

యజమాని ఇచ్చిన వివరాలనే పొందుపర్చాలి



ఎన్యూమరేటర్లతో కలెక్టర్ ప్రతీక్ జైన్

చెంచుపల్లిలో సమగ్ర సర్వే పరిశీలన

7





కీసరగుట్టలో శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా సుబ్రమణ్యేశ్వరుడి కల్యాణం

కీసర, నవంబరు,7(ఆంధ్రజ్యోతి): కీసరగుట్టలో శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి కల్యాణం గురువారం ఘనంగా జరిగింది. కార్తీక మాసోత్సవంలో భాగంగా కార్తీక షష్టిని పురస్కరించుకొని ఉదయం శ్రీ రామలింగేశ్వరుడికి శ్రీమహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ మహా మండపంలో శ్రీ వల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులకు కల్యాణమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



కార్పొరేషన్ స్థలం స్వాహా

రూ.కోట్ల విలువైన 315 చ.గజాలు మాయం

నకిలీ పత్రాలతో 59జీవో కింద రిజిస్ట్రేషన్

స్థానికుల ఫిర్యాదును పట్టించుకోని అధికారులు

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఇష్టారాజ్యం

7

ప్రభుత్వ భూములను కాపాడటానికి ఓ వైపు 'హైడ్రా' కొరడా ఝుళిపిస్తున్నా మరోవైపు భూ బకాసురులు ఏదో విధంగా ప్రభుత్వ స్థలాలను కాజేస్తున్నారు. నకిలీ పత్రాలను సృష్టించి అధికారులను సైతం బురిడీ కొట్టిస్తున్నారు. మేడ్చల్ రెవెన్యూ పరిధిలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన కోట్ల విలువ చేసే 315 చదరపు గజాల స్థలానికి ఓ వ్యక్తి తప్పుడు ఇంటి నంబర్ వేయించుకొని దర్జాగా తన పేరుపై 59 జీఓ కింద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.

మేడ్చల్ టౌన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి)











రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు ఆకాశ్

పరిగి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): పరిగి పట్టణంలోని న్యూబ్రిలియంట్ స్కూల్ విద్యార్థి వి.ఆకాశ్ రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారు. భువనగిరిలో జరిగిన అంతర్ జిల్లా ఎంపికల్లో ఆకాశ్ తన ప్రతిభను చాటి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆకాశ్‌ను గురువారం పాఠశాల చైర్మన్ కె.హన్మంత్ ముదిరాజ్, ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌గౌడ్, పీఈటీ శ్రీనునాయక్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 2.45,6.30,9.45
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15
తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15
భుజంగ - జీడిమెట్ల 11.00,6.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.30
విజేత - బోరబండ 11.00,6.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,9.45
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 2.00pm
వెంకటరమణ ద్వారకా - కాచిగూడ

GLOBAL CINEMAS RELEASE

నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 2.00,9.00

GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30am
PVR గలేరియా - పంజాగుట్ట 10.00am

SUCHIN CINEMAS LLP thro NTR Cinemas

నేడే బ్రహ్మాండమైన విడుదల



శ్రీసాయిరాజ 70 - ముషీరాబాద్ 11.30,2.30

MYTHRI MOVIE DISTRIBUTORS

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 6.00pm

PARAM JYOTHI FILMS

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

GEETHA FILM DISTRIBUTORS


నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.25am
ఏషియన్ ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 1.20pm

ANWIKA ARTS - 9246547212

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30,6.30

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10am
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 2.15pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.40pm

NTR CINEMAS

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm
PVR గలేరియా - పంజాగుట్ట 1.50pm
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 8.00pm
PVR పీవీఆర్ - ముసారాంబాగ్ 1.40pm
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.50pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.20am
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.50pm

నేడే బ్రహ్మాండమైన విడుదల



నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.20
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 10.40pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45am

ONE MEDIA thro GANESH BHARI 9296508333



సమావేశంలో మాట్లాడుతున్న రహమ్మత్ అలీ

ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలి

» జిల్లా ఎన్నికల పరిశీలకుడు రహమ్మత్ అలీ

మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ఎన్నిలను స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా జాతీయ ఎన్నికల కమిషన్ గత అనుభవాలతో ఎప్పటికప్పుడు నూతన మార్గదర్శకాలను రూపొందిస్తున్నదని జిల్లా ఎన్నికల పరిశీలకులు రహమ్మత్ అలీ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఓటింగ్ శాతం తక్కువగా ఉందని, ఓటింగ్ శాతాన్ని పెంపొందించేందుకు అధికారులు, రాజకీయ నాయకులు కృషి చేయాలన్నారు. ఓటరు ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియలో భాగంగా సవరణలు, డెత్ కేసులను ఎప్పటికప్పుడు సవరించి ఓటరు జాబితాను అప్‌డేట్ చేయాలన్నారు. ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా ఉండాలన్నారు. ఓటరు జాబితాలో లింగ సమస్య అధికంగా ఉందన్నారు. సమావేశంలో కలెక్టర్ గౌతమ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్‌ఓ హరిప్రియ, ఆర్డీఓ సైదులు, స్వీప్ అధికారి సాంబశివరావు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ స్థలం స్వాహా

- రూ.కోట్ల విలువైన 315 చ.గజాలు మాయం
- నకిలీ పత్రాలతో 59జీవో కింద రిజిస్ట్రేషన్
- స్థానికుల ఫిర్యాదును పట్టించుకోని అధికారులు
- గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఇష్టారాజ్యం

మేడ్చల్ టౌన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ భూములను కాపాడటానికి ఓ వైపు హైడ్రా కొరడా ఝులిపిస్తున్నా మరో వైపు భూ బకాసురులు ఏదో విధంగా ప్రభుత్వ స్థలాలను కాజేస్తున్నారు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టుగా నకిలీ పత్రాలను సృష్టించి అధికారులను సైతం బురిడీ కొట్టిస్తున్నారు. మేడ్చల్ రెవెన్యూ పరిధిలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన సర్వే నంబర్ 509లోని రూ.కోట్ల విలువైన 315 చదరపు గజాల స్థలాన్ని మింగేశారు. కుత్బుల్లాపూర్ మండలం దూలాపల్లికి చెందిన ఓ బీఆర్‌ఎస్ నాయకుడి కుమారుడు తప్పుడు ఇంటి నంబర్ వేయించి దర్జాగా తన పేరుపై 59 జీఓ కింద రిజిస్ట్రేషన్ చేయించుకొని షెడ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ స్థలం దూలపల్లి వెళ్లే రోడ్డుకు ఆనుకుని ఉండటంతో గజానికి రూ.70వేలు పలుకుతుందని స్థానికులు అంటున్నారు.

నామినల్ చార్జీలు తీసుకొని

ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న నిరుపేదలకు నామినల్ చార్జీలు తీసుకొని 59 జీఓ కింద రిజిస్ట్రేషన్ చేసిచ్చే వీలును గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కల్పించింది. ఈ జీఓను అడ్డుపెట్టుకుని ప్రభుత్వ స్థలానికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 393లోని 109 గజాల స్థలంలో పంచాయతీ అనుమతితో ఇల్లు నిర్మించుకున్న సదరు ఇంటి యజమాని తన ఇంటికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 509లోని 315 గజాల ఎస్సీ కార్పొరేషన్ స్థలంలో రేకుల షెడ్డును ఏర్పాటు చేసుకున్నాడు. అనంతరం సర్వే నంబర్ 393లో 109 గజాల్లో నిర్మించుకున్న ఇంటి నంబర్ ఆధారంగా 59 జీవో ప్రకారం ఆ స్థలాన్ని గతేడాది సెప్టెంబరు 23న రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు.


ఎస్సీ కార్పొరేషన్ స్థలంలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్

డీటీ నివేదిక ఆధారంగానే..

59 జీఓ కింద రిజిస్ట్రేషన్‌కోసం దరఖాస్తు చేసుకున్న అనంతరం స్థలానికి సంబంధించి పూర్తి విచారణ జరపాల్సిన రెవెన్యూ అధికారులు ఎలాంటి విచారణ జరపకుండానే సదరు వ్యక్తికి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక డిప్యూటీ తహసీల్దార్ దిలీప్ ఇచ్చిన నివేదిక ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.

అధికారులను తప్పుదోవ పట్టించారు



సర్వే నంబర్ 509లోని ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన 315 చదరపు గజాల స్థలాన్ని 59 జీఓ కింద రిజిస్ట్రేషన్ చేసిన విషయం పట్ల ఫిర్యాదులు వచ్చాయి. కాగా, సదరు వ్యక్తి తప్పుడు ఆధారాలు చూపినట్టు గుర్తించి ఉన్నత అధికారులకు నివేదిక పంపించాం. అధికారులను తప్పుదోవ పట్టించి రిజిస్ట్రేషన్ చేకుంటే రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటాం

-శైలజ, మేడ్చల్ తహసీల్దార్

రెవెన్యూ అధికారుల తప్పిదమే



రెవెన్యూ అధికారుల తప్పిదం వల్ల రూ.కోటి విలువ చేసే స్థలం నేడు ప్రైవేటు వ్యక్తి పాలైంది. పంచాయతీ నుంచి అనుమతి పొందిన ఇంటి నంబర్‌ను సర్వే నంబర్‌గా మార్చి అధికారులను తప్పుతోవ పట్టించి 59 జీవో కింద రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. స్థానికులు ఎంత చెప్పినా తహసీల్దార్ కార్యాలయం వారు పట్టించుకోదు.

-బెరి శంకర్, గుండ్లపోచంపల్లి

విచారణ జరిపాలి



59 జీఓ కింద చేసిన రిజిస్ట్రేషన్‌పై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలి. ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన స్థలం అని తెలిసినప్పటికీ అధికారులు పట్టించుకో లేదు. ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయానికి చెప్పులు అరిగేదాక తిరిగి, విసిగెత్తి పోయాం. అయిన అధికారులు పట్టించుకో లేదు.

-లక్ష్మణ్, గుండ్లపోచంపల్లి

మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

వికారాబాద్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తామని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేశ్ అన్నారు. పలు వార్డులో గురువారం వాటర్ సప్లయ్ పైప్‌లైన్, సింటెక్స్ ట్యాంకుల ఏర్పాటు పనులకు, యుజీడీ పైప్ లైన్ పనులు, మ్యాన్ హోల్స్ ఏర్పాటు తదితర కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, రమేష్, కిరణ్‌పటేల్, ప్రభావతి, రాకేష్ రెడ్డి తదితరులున్నారు.



భక్తిశ్రద్ధలతో భూవరాహ హోమం

బొంరాస్‌పేట్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల ఆలయభూమి శుద్ధి కార్యక్రమం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరాహ, అఘోర హోమం తదితర పూజలు నిర్వహించారు. పురోహితులు జోషి సత్యనారాయణ శర్మ తదితరులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, వెంకట్రాములు గౌడ్, నర్సింహులుగౌడ్, వీరేశం, సంతోష్, విజయ్‌వర్దన్ నర్సింహులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

» జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి డీబీ శీతల్


సమావేశంలో మాట్లాడుతున్న డీబీ శీతల్

వికారాబాద్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో కాబోయే డాక్టర్లు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి డి.బి శీతల్ అన్నారు. గురువారం వికారాబాద్ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదవిస్తున్నారు. విధిగా చదువు మీద శ్రద్ధ పెట్టాలి. ర్యాగింగ్ అనే పదం మీ మధ్య లేకుండా మీ ప్రొఫెసర్లు చెప్పే సూచనలను పాటిస్తూ మంచి డాక్టర్లుగా ఎదగాలి. పేద వారికి సేవ చేసే విధంగా ఆలోచన కలిగి ఉండాలి. ర్యాగింగ్ పేరుతో లేనిపోని పనులు చేయకుండా మీకూ, మీ కుటుంబానికి చెడ్డ పేరు రాకుండా జాగ్రత్త వహించాలి' అని ఆమె సూచించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ న్యాయవాదులు వెంకటేశ్, రాము, న్యాయవాది ఆవుటి రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు

పరిగి: అనాథ చిన్నారుల విద్య, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి డీబీ శీతల్ హెచ్చరించారు. గురువారం పరిగిలోని బాలసదనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలసదనంలోని చిన్నారులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లు చూపలేకపోవడంతో అసంతృప్తిని వ్యక్తం చేశారు. మరోసారి విజిట్ చేస్తానని, అప్పటిలోపు అన్ని ఉండేలా చూడాలని సూచించారు. నాణ్యమైన విద్య, ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలికల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారిని ప్రయోజకులుగా చేసే విధంగా పని చేయాలని సూచించారు.


మొక్కజొన్న విత్తనాలు అందిస్తున్న శాస్త్రవేతలు

మొక్కజొన్నకు బంగారు భవిష్యత్తు

» లూథియానా వ్యవసాయ శాస్త్రవేత ఎస్.ఎల్ జాట్

» ట్రైబల్ స్కీంలో ఉచితంగా విత్తనాల పంపిణీ

కేశంపేట, నవంబరు7(ఆంధ్రజ్యోతి): మొక్కజొన్నకు బంగారు భవిష్యత్తు ఉందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని లూథియానా వ్యవసాయ శాస్త్రవేత ఎస్.ఎల్ జాట్ సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, మొక్కజొన్న పరిశోధన కేంద్రం, జాతీయ మొక్కజొన్న పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని దేవునిగుడి తండాలో షెడ్యూల్ తెగల ఉపప్రణాళిక పథకంలో భాగంగా మొక్కజొన్న పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత ఎస్.ఎల్. జాట్ మాట్లాడుతూ పౌల్ట్రీలో మొక్కజొన్న ప్రధాన భూమిక నిర్వహిస్తుందని తెలిపారు. పౌల్ట్రీ అభివృద్ధికి ఉపయోగపడుతన్న మొక్కజొన్నకు బంగారు భవిత ఉందని వివరించారు. బీర్ల తయారీతో పాటు, పెట్రోల్‌లో కలిసే ఇథనాల్ తయరీలో ముడి సరుకుగా మొక్కజొన్నను ఉపయోగించే అంశాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందని వివరించారు. రైతులు కొంత ముందు చూపుతో మొక్కజొన్న వైపు మళ్లితే అధిక దిగుబడితో పాటు పెద్ద ఎత్తున లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం ట్రైబల్ స్కీం కింద రైతులకు డీహెచ్ఎం 117 రకం విత్తనాలను ఎకరాకు 8 కేజీలను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో డాక్టర్ యం.వి. నాగేశ్, డాక్టర్ ఎన్. సునీల్, డాక్టర్ బి. మల్లయ్య, డాక్టర్ లక్ష్మి, సౌజన్య, వాణీశ్రీ, వై.ఎస్. పరమేశ్వరి, ఏఈవోలు రాజేశ్వరి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీకి స్థలం కేటాయిస్తాం


సమావేశంలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఏజెంట్లు

తాండూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎల్ఐసీ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయిస్తామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. తాండూరు వీరబ్రహ్మేంద్రస్వామి గుట్టపై జరిగిన ఎల్ఐసీ ఏజెంట్ల జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎల్ఐసీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. ప్రతీ ఒక్కరికి పాలసీ తప్పనిసరి అని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకూ ఎల్ఐసీ పాలసీ చేయించామని తెలిపారు. ఎల్ఐసీ ఏజెంట్ల ఆల్ ఇండియా అడ్వైజర్ కమిటీ చైర్మన్ సింగారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాలసీదారులు ఎక్కువ లాభాలు లేకుండానే సేవ చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ ధారాసింగ్, ఎల్ఐసీ తాండూరు నియోజకవర్గ అధ్యక్షుడు వడ్ల శ్రీనివాస్, ఎల్ఐసీ ఏజెంట్ల ప్రతినిధులు బిచ్చప్ప, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దేముల్: మండలంలోని బుద్దారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింహులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని గురువారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధారాసింగ్, ఉత్తమ్‌చంద్, నర్సింహులు, ఉప్పరి మల్లేశం పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

తాండూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) : చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ చట్టం 2023న సవరించి షరతులను తొలగించి వెంటనే అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. గురువారం తాండూరులో జరిగిన జిల్లా మహిళా సమాఖ్య మహాసభలో ఆమె మాట్లాడారు. నవంబర్ 23న మహిళా రిజర్వేషన్లపై హైదరాబాద్‌లో జరుగుతున్న రాష్ట్ర మహిళా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహిళా ఉద్యమానికి తాండూరు ప్రాంతం పుట్టినిల్లన్నారు. ఎన్నో హక్కులను ఈ ప్రాంత మహిళలు పోరాటాల ద్వారా సాధించారని గుర్తు చేశారు. మహిళలకు పెన్షన్లు రుణాలు రేషన్ కార్డుల పునరుద్ధరణ కోసం కృషి చేద్దామన్నారు. గతంలో ఈ సమస్యలను పోరాటం చేసి సాధించుకున్నారని గుర్తు చేశారు. మహిళలు సంఘటితంగా పి చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ మాట్లాడుతూ మహిళలను చైతన్యపరిచి పోరాటాలు నేర్పితే నేటి రాజకీయ పరిస్థితులు చౌక కూలీలుగా మార్చారని ఆరోపించారు. ఈ సమావేశం నసీమా బేగం అధ్యక్షతన జరుగగా ఆమెను జిల్లా అధ్యక్షురాలుగా ఎనుకున్నారు. కార్యదర్శిగా జగదాంబ , ఉపాధ్యక్షులు చంద్రమ్మ, పుణ్యమ్మ, సహాయ కార్యదర్శులుగా పుష్ప, సంతోష్, పద్మలను ఎనుకున్నారు.

ఒరిజినల్ పాస్‌బుక్ పోయినది

★ ఎం. నర్సిములు తండ్రి లక్ష్మయ్య కోటపల్లి మండల్ కేంద్రానికి చెందిన వ్యక్తి. ఒరిజినల్ పాస్‌బుక్ వికారాబాద్ నుండి కోటపల్లి పోతుండగా బస్సులో పోయినది. TO7100080506 సర్వే నంబర్ 60/r విస్తరణ 4-28 గుద్దుమర్పల్లికి చెందిన భూమి ఒరిజినల్ పాస్ బుక్ పోయినది. దొరికినచో సంప్రదించండి. ఫోన్: +91 94404 82477 AJH-198698

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

» రైతులకు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచన


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కులకచర్ల, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. గురువారం కులకచర్లలో ఆర్డీవో వాసుచంద్రతో కలిసి సెర్ప్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు, కేంద్రం నిర్వాహకులతో మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వ మద్దతు ధర కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా మిల్లర్లకు తరలించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. వారం రోజుల్లో డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్‌వో మోహన్‌బాబు, సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, తహసీల్దార్ మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఎం శోభ, ఎంపీవో భాస్కర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టీఎస్.ఆంజనేయులు, నాయకులు కుమ్మరి స్వామి, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

అనంతరం కులకచర్లలో కొనసాగుతన్న కులగణనను అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే పూర్తయ్యే వరకు కచ్చితమైన కుటుంబాల సంఖ్య ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారి వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, డీఎస్‌వో మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

యజమాని ఇచ్చిన వివరాలనే పొందుపర్చాలి

» ఎన్యూమరేటర్లతో కలెక్టర్ ప్రతీక్ జైన్

» చెంచుపల్లిలో సమగ్ర సర్వే పరిశీలన


కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న గ్రామస్తులు

పూడూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇంటి యజమాని ఇచ్చిన వివరాలు మాత్రమే సమగ్ర సర్వే ప్రొఫార్మాలో పొందుపర్చాలని ఎన్యూమరేటర్లకు కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. గురువారం మండల పరిధిలోని చెంచుపల్లి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రక్రియను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఉపయోగ పడుతుందన్నారు. గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని కోరారు. తప్పులు లేకుండా, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా చెంచుపల్లిలోని భూముల సమస్యలను క్షుణ్ణంగా అవగాహన కల్పించుకుని పరిష్కారం దిశగా కృషి చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాసుపుస్తకాల సమస్యలు, ఇతర ఎలాంటి భూమి సమస్యలు ఉన్నా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామంలో విద్యుత్ తీగలు పూర్తిగా కిందికి వేలాడుతున్నాయని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే విద్యుత్ తీగలు సరి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలను సందర్శించి పిల్లలతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు అందజేశారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, తహసీల్దార్ భరత్, ఎంపీడీవో పాండు, అంగన్‌వాడీ టీచర్ విజయకుమారి తదితరులున్నారు.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి



విజయవంతమైన 7వ వారం
సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.30,2.30,6.00,9.30
NOX జిపిఎస్ఎం - మదీనగూడ 4.00pm

విజయవంతమైన 2వ వారం


సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
AMB ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.10,1.15,4.15,7.30,10.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,1.15,4.10,7.20,10.35

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.25,2.25,7.55,10.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,7.40,11.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.00,4.00,7.40,11.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.30,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.10,4.10,7.40,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 10.10,12.30,4.00,7.05,10.35
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.35,7.40,11.10
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.10,7.40,11.10
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.30,4.05,7.35,11.05
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 10.00,7.35,11.05
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.10,7.40,11.10
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.10,1.15,7.35,11.05
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.35,3.10,6.45,10.20
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.25,6.15,10.20
NOX జిపిఎస్ఎమ్ - మదీనగూడ 11.15,2.50,6.25,10.00

NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.35,3.10,6.45,10.20
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.35,3.10,6.45,10.20
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.20,10.50
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.15,4.20,10.50
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.15,12.50,4.20,11.20
Cinepolis సుధా - శాలిబండ 10.30,7.55
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.15,12.55,4.20,10.50
ఏషియన్ ఓరిఎంటల్ - ఆర్.సి.పురం 10.25,1.40,4.30,7.40,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.25,1.40,4.30,7.40,10.45
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.20,1.25,4.30,7.35,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 10.30,4.35,7.40,10.45
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,4.30,7.35,10.30
ఏంజెలా సినీస్క్వేర్ - నారపల్లి 10.15,1.35,4.35,7.30,10.40
శ్రీ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.10,4.20,7.40,11.00

సినీపోలిస్ - బాలానగర్ 10.10,4.20,7.40,11.00
సినీపోలిస్ - చందానగర్ 10.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.10,4.20,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,4.20,10.50
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,7.30,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట 1.00,7.30,10.55
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.30,4.30,10.30
సైబర్ - పతంగి 4.30,10.45
టివోలి - సికింద్రాబాద్ 10.20,4.30,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.50,1.50,4.50,7.50,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 8.45,12.00,3.15,6.30,9.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.15,1.35,4.35,7.30,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.20,4.50,7.30,11.00

పెంటపద్మ సినీప్లెక్స్ - కాచిగూడ 2.00,9.00
తారకరామ - కాచిగూడ 6.00pm
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
సినీపోలిస్ ఎస్.ప్లెక్స్ - శ్రీరామ్‌నగర్ 11.15,6.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.30,6.30

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
SVC శివశక్తి 70 - కాప్రా 11.30,2.30,6.30,9.30
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.15
శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
స్వప్న కాంప్లెక్స్ - కాటెదాన్ 11.00,6.00,9.00
వైజయంతి 70 - నాచారం 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.30,6.50
సూపర్ 70 - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
సాయిరంగ 70ఎంఎం - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.30
సాయిరాం - మల్కాజ్‌గిరి 11.30,6.30
గణేష్ 70ఎంఎం - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
శెట్టి సినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తమిళ్ వర్షన్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.10pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.10pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40pm
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 1.35pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.15pm
NOX జిపిఎస్ఎమ్ - మదీనగూడ 10.40pm
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.30pm
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 7.40pm
Cinepolis సుధా - శాలిబండ 11.10pm
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.55pm

GLOBAL CINEMAS RELEASE



ఓటు నమోదు చేసుకోవాలి

బొంరాస్‌పేట్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు చేసుకోవాలని ఓటరు లిస్టు సవరణ నోడల్ అధికారి సత్తార్ తెలిపారు. ఓటరు అవగాహన సందర్భంగా గురువారం బొట్లవనితండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి సత్తార్, డీటీడబ్ల్యూవో కమలాకర్‌రెడ్డి యువతీ, యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శిరీష, ఉపాధ్యాయులు విక్రంసింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మురళీధర్ తెలిపారు. మండలంలోని సాల్విడ్ గ్రామంలో గురువారం ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, ఏపీఎం శోభ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీఎస్.ఆంజనేయులు, కొండయ్య గౌడ్, బాలయ్య పాల్గొన్నారు.



న్యూస్ బాక్స్

పాఠశాలలో చెకుముకి సంబురాలు


టాలెంట్ టెస్టులో పాల్గొన్న విద్యార్థులు

బొంరాస్‌పేట్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు చెకుముకి(సైన్స్) సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం శివరాజ్, ఉపాధ్యాయులు బాకారం చంద్రశేఖర్, ఏజాజ్ హైమద్, అనిల్‌కుమార్, బాకారం మల్లయ్య, మాధవరెడ్డి, సుశీల, రిజ్వాన, వందనమ పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


పనులను ప్రారంభిస్తున్న వజ్రేష్ యాదవ్

ఘట్‌కేసర్, నవంబరు7 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో గురువారం రూ.30లక్షల నిధులతో చేపట్టిన ఘనాపూర్-అన్నోజిగూడ బీటీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుదిళ్ల శ్రీధర్‌బాబు మేడ్చల్ నియోజకవర్గానికి రూ.10కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డియానాయక్, సాయిరెడ్డి, వెంకటేష్, మహేష్, భాస్కర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, రాజేష్, బాబురావు, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

దేశానికి రోల్ మోడల్‌గా కులగణన సర్వే


సర్వే వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

తాండూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన సర్వే దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలో గురువారం 27వ వార్డులో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసర్వే దేశంలోనే ప్రథమమని తెలిపారు. సర్వే చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హబీబ్‌లాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, యువ నాయకులు వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ ధారాసింగ్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, మేనేజర్ నరేందర్ ఉన్నారు.

మర్పల్లి: మండలంలో కులగణన సర్వే జోరుగా కొనసాగుతోంది. ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు గురువారం ఇళ్లకు స్టిక్కర్లు వేస్తూ ఆధార్‌కార్డు వివరాలను సేకరించారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో 80 మంది ఎన్యూమరేటర్‌లు, 13 మంది సూపర్‌వైజర్లను నియమించారు. మండలంలో 13,253 కుటుంబాలను గుర్తించగా రెండు రోజులుగా కొనసాగిన సర్వేలో 8618 కుటుంబాలను గుర్తించి ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. మిగతా 4600 కుటుంబాల ఇళ్లకు శుక్రవారం స్టిక్కర్లు అతికించనున్నట్లు ఎంపీడీవో రాజమల్లయ్య తెలిపారు.

మోమిన్‌పేట్: మోమిన్‌పేట్ మండలంలో రెండవ రోజు కులగణన సర్వే కొనసాగుతోంది. మండలంలోని ఎన్కతల గ్రామంలో గురువారం ఎన్యూమరేటర్లు వివరాలు సేకరించి ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్‌లు రమేశ్, సూపర్‌వైజర్ శంకర్, పంచాయతీ కార్యదర్శి నర్సింహులు పాల్గొన్నారు.

పరిగి: ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వేలో ముదిరాజ్‌లు తమ కులాన్ని తప్పకుండా నమోదు చేయించుకోవాలని మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకటయ్య కోరారు. ఆయన బుధవారం పరిగిలో మాట్లాడుతూ, సమగ్ర సర్వేలో ఫారం-7వ కాలంలో కులం ముదిరాజ్ అని కచ్చితంగా రాయించాలని సూచించారు. గతంలో నిర్వహించిన సమగ్ర సర్వేలో ముదిరాజ్‌కు బదులుగా ముతరాసి, తెనుగు, తెనుగోళ్ళు, బంటు, ముత్రాసి అని కొందరు రకరకాలు రాయించడం వల్ల రాష్ట్రంలో ముదిరాజ్‌ల జనాభాలో వ్యత్యాసం వచ్చిందని తెలిపారు. ముదిరాజ్‌ల సంఖ్య బలాన్ని చూపించుకోవాలంటే తప్పకుండా బీసీ-డి ముదిరాజ్ అని రాయించాలని కోరారు. విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్‌లకు ఇదే కొలమానం కానుందని తెలిపారు.



మోదీ మాజీ సైనికులకు ఇచ్చిన మాట తప్పారు

వికారాబాద్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): భారత ప్రధాని నరేంద్రమోదీ 2014లో మాజీ సైనికులకు ఓఆర్‌వోపీ ఇస్తానని చెప్పి మాట తప్పారని అనంతపద్మనాభ ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు యాదయ్య విమర్శించారు. దేశ వ్యాప్తంగా నిరసనల్లో భాగంగా గురువారం వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వన్ ర్యాంక్ వన్ పెన్షన్ విధానాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. మిలటరీ సర్వీస్ పే ను అందరికీ సమానంగా ఇవ్వాలని పేర్కొన్నారు. దసరా, దీపావళి సమయంలో ఆర్మీ వద్దకు వెళ్లి నీతులు చెప్పడం తప్పా సైనికులకు ఏం చేయడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, సత్తయ్యగౌడ్, నర్సింహులు, నారాయణగౌడ్, ఎండీ పాషా, మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ సైనికులు

ప్రభుత్వ మద్దతు ధరను వినియోగించుకోవాలి


కొడంగల్: పత్తి తేమ శాతాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

కొడంగల్, , నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మద్దతు ధర కల్పిస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. కొడంగల్ పరిధిలోని నీటూర్ గేటు దగ్గర గల విజయ్ ఇండస్ట్రీస్‌లో సీసీఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో లావణ్య, కేంద్రం నిర్వాహకులు కె.శివకుమార్‌గుప్త పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కులకచర్ల: సాల్విడ్‌లో గురువారం సెర్ప్ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం మద్దతు ధర కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్, ఏపీఎం శోభ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీఎస్.ఆంజనేయులు, కొండయ్య, బాలయ్య పాల్గొన్నారు.

దోమ: మండలంలోని బొంపల్లిలో గురువారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి హనుమంతరావు వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రభాకర్‌రావు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రెండు రోజులు తాగునీటి సరఫరా బంద్

తాండూరు/ధారూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): పరిగి పరిధిలోని రాఘవపూర్ వద్దనున్న పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాండూరు, పరిగి అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పట్టణం, గ్రామాలకు రెండు రోజుల పాటు మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా నిలిచిపోనుంది. ఈ నెల 8, 9వ తేదీల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు చేపడుతున్నారు. దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని మిషన్ భగీరథ మెయిన్ రిజర్వాయర్ నుంచి నీటి సరఫరా నిలిపివేయనున్నారు. ఈ విషయాన్ని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధ్రువీకరించారు.

సంక్షిప్తంగా..

ఖోఖో పోటీలకు ఆదరణ కల్పించాలి

ఘట్‌కేసర్ రూరల్: ఖోఖో క్రీడకు ఆదరణ కల్పించాలని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గౌతంరావు అన్నారు. వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పురుషుల విభాగంలో వీబీఐటీ క్రీడాకారులు ద్వితీయ స్థానంలో నిలిచారు. దీంతో క్రీడాకారులను గురువారం కళాశాల చైర్మన్ గౌతంరావు, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నీలిమ, పీడీ శ్రీనివాస్ రెడ్డి, సహాయ పీడీలు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం

బొంరాస్‌పేట్: బొంరాస్‌పేట్‌కు చెందిన విలేకరి వెంకటయ్య ఇటీవలే గుండెపోటుతో మృతిచెందారు. గతంలో కొడంగల్‌లో రీడ్స్ స్వచ్ఛంద సంస్థలో పనిచేసిన సత్యభూపాల్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఏపీలోని తంబాలపల్లికి చెందినరీడ్స్ స్వచ్ఛంద సంస్థలో పనిచేసిన ఉద్యోగులు నర్సింహులు, భీంరెడ్డి, గోపాల్, చిన్నయ్యతో కలిసి రూ.40వేలు ఆర్థిక సాయాన్ని వెంకటయ్య కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు అంజిలయ్య, నర్సింహులు, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

ఘట్‌కేసర్: చెత్తను మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ ఆటోల్లో వేసి పరిశుభ్రతకు ప్రతీఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని 16వ వార్డులో గురువారం చెత్తసేకరణ వాహనాన్ని తనిఖీ చేశారు. చెత్తసేకరణ వాహనదారులకు ఎవరూ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అట్టి డబ్బులను వాహనదారులకు తాను సొంతంగా చెల్లిస్తానని చైర్‌పర్సన్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ప్రజలు సహకరించి ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం ప్రజలకు సమగ్ర కుటుంబ సర్వేపై ఆమె అవగాహన కల్పించారు.

వేరుశనగలో చీడపీడల నివారణపై అవగాహన

దోమ: మండలంలోని అనంతరెడ్డిపల్లిలో గురువారం ఏఈవో బాబ్య వేరుశనగలో పొగాకు లద్దె పురుగు, పచ్చ పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. నివారణకు క్లోరి పైరిపాస్, మోనోక్రోటోపాస్‌ను కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informing that **Sri. Mangali Sathaiah S/o Mangali Chennaiah**, R/o Shaikpet, Golconda, Hyderabad Dist. My Client M/s SHRIRAM FINANCE LTD. Vikarabad Branch. Vikarabad Dist. With a Requesting to advance of Loan by mortgaging his Property.

PART- I DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the bearing Open Plot No.68/Part in Sy No.5/AA and 6/AA, Admeasuring 100 sq. yds. Situated at Dharur Village, Dharur Mandal, Vikarabad Dist. And Bounded; North: Plot No.81 of Vijay Kumar, South: Plot No.68/Part, East: Plot No.67, West: 30'-0" Wide Road. My client if any person. /Institution if having objections claims interest disputed for the above, intended transaction he/ she/ they may contact the undersign with document proof substantiating his/ her/ their objections claims details if disputes etc, within (5) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- K SRINIVAS RAO, C. KAPIL DEV
Advocates,
Off: 4-7-226/109, Sakethnagar, Vikarabad, Vikarabad. Dist – 501101.
PH: 9246362213; 9603019574.







క్రైం కార్నర్

మహిళ ఆత్మహత్య

పరిగి,నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ఓ మహిళ జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామానికి చెందిన సంద్రాప్ జయమ్మ(41) భర్త వెంకటేశ్ 13ఏళ్ల కిందట మృతిచెందాడు. ఏళ్ళ కిందట మృతిచెందాడు. జయమ్మ, తన కొడుకు అభిలాష్‌తో కలిసి జీవిస్తోంది. జయమ్మ గత రెండేళ్ళ నుంచి పరిగి ప్రభుత్వ ఆస్పత్రి ఔట్‌సోర్సింగ్‌లో ఆయాగా పనిచేస్తోంది. కొన్ని రోజుల నుంచి జాబ్ మానేస్తానని చెప్పిందని ఆస్పత్రిలో పనిచేసేతోటి వ్యక్తులు తెలిపారు. ఈ క్రమంలో అయితే గురువారం తెల్లవారుజామున ఇంట్లో చీరతో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి అన్న సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

అనాథ బాలుడు అదృశ్యం

మేడ్చల్ టౌన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గౌడవెల్లి గ్రామ పరిధిలో గల కృషి హోమ్స్ అనాథ ఆశ్రమంలో ఉంటున్న ఓ బాలుడు కనబడకపోవటంతో ఆశ్రమ నిర్వాహకులు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అనాథ ఆశ్రమంలో ఉంటున్న కుమ్మరి అరవింద్ బాలకృష్ణ(15) గత నెల 26న చదువుకోవటానికి గౌడవెల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి తిరిగిరాలేదని, దీంతో అతడి కోసం గాలించిన ఆశ్రమం సిబ్బంది గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

మేడ్చల్ టౌన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని రైలుపట్టాలపై గురువారం తలకు బలమైన గాయమై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనబడటంతో స్థానికులు రైల్వేస్టేషన్ మాస్టర్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో స్టేషన్‌మాస్టర్ ఫిర్యాదు మేరకు రైల్వేపోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

